# 8
# యేసు జనులను బాప్తిస్మానికి నడిపించారు

''యోహాను కంటే ఎక్కువమందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చు చున్న సంగతి పరిసయ్యులు వినిరని ప్రభువునకు తెలిసినప్పుడు ఆయన యూదయ దేశము విడిచి గలిలయదేశమునకు తిరిగి వెళ్లెను'' (యోహాను 4:1, 2).

ప్రభువైన యేసు తన పరిచర్యను ప్రారంభించినప్పుడు, కాలం సంపూర్ణమైందని ఆయన వివరించాడు (అంటే మెస్సీయాను, ఆయన రాజ్యాన్ని గూర్చిన ప్రవచనాలు నెరవేర్చబడే దేవుని సమయం వచ్చిందని దాని అర్థం, మార్కు 1:14, 15). ''పరలోక రాజ్యం సమీపించియున్నది మారుమనస్సు పొందుడని'' ఆయన జనులకు చెప్పాడు (మత్తయి 3:1, 2; 4:17). బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్యకంటె అతి వ్యాప్తమగు యేసు పరిచర్యకు ఎక్కువ మంది ప్రతిస్పందించి బాప్తిస్మం పొందారు (యోహాను 3:22; 4:1).

ప్రజలను బాప్తిస్మం పొందేలా ప్రభువైన యేసు ఎందుకు నడిపించారో అనేదాన్ని గూర్చిన సంపూర్ణమైన సమాచారం లేఖనాల్లో యివ్వబడలేదు; ఏది ఎలాగున్నా, యోహాను బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని గూర్చి కావలసిన సమాచారం యివ్వబడింది. వారిద్దరి పరిచర్యను మనం పోల్చి చూచినప్పుడు, ప్రభువైన యేసు ప్రకటించిన బాప్తిస్మం, యోహాను ప్రకటించిన బాప్తిస్మానికి వ్యతిరేకంగా లేదనే స్పష్టమైన నిర్ణయానికి మనం రావచ్చు.

## ఒకే వర్తమానం

మత్తయి 3:2, లూకా 3:3 సువార్త వర్ణనలను మనం కలపడం ద్వారా, పరలోక రాజ్యం సమీపించియున్నది అనేదానితో పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మాన్ని యోహాను ప్రకటించాడనే నిర్ణయానికి మనం రావచ్చు. బాప్తిస్మం ద్వారా విధేయతను కనపరచారు గనుక మారుమనస్సు పొందుతూ పాపక్షమాపణ నిమిత్తము వారు బాప్తిస్మం పొందారు.

యోహాను యొక్క వర్తమానానికి విధేయత చూపినవారును, రాజ్యమును గూర్చిన ప్రభువైన యేసు యొక్క వర్తమానానికి విధేయత చూపినవారును, బాప్తిస్మం పొందినందున వారు ఒకే వర్తమానానికి విధేయత చూపినవారైయుంటారు. యోహాను మారుమనస్సును గూర్చి బోధించాడు. అలాగే ప్రభువైన యేసు కూడ. రానున్న రాజ్యం కొరకు యోహాను సిద్ధపరచుతున్నాడు, అలాగే ప్రభువైన యేసు కూడ. యోహాను పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మాన్ని ప్రకటించాడు. అయితే, యేసు యొక్క ప్రకటనలో బాప్తిస్మం మరియు పాపక్షమాపణ గూర్చిన వర్తమానం యివ్వబడలేదు. యేసు, యోహానులు ప్రజలను బాప్తిస్మానికి నడిపించారు. యేసు, యోహానులు బోధించినవి తక్కిన విషయాల్లో సమాంతరాలుగా ఉన్నయెడల, పరలోకరాజ్యం

సమీపంగా ఉన్న కారణాన పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మం అనే ఒకే సందేశాన్ని వారు ప్రకటించినట్లు తెలియడం లేదా?

పరలోక రాజ్యం, లేక దేవుని రాజ్యం (మత్తయి 4:17; మార్కు 1:15) సమీపంగా ఉన్నట్లు యేసు, యోహాను ప్రకటించింది నీతి రాజ్యమైయుండాలి (రోమా 14:17). దానికి మారుమనస్సు అవసరం. అంటే, జీవించే విధానంలో మార్పు, పాపక్షమాపణ మరియు ప్రవేశించేవారికి నూతన జీవం అవసరం (అపొ. 26:18; కొలస్సీ. 1:13). యేసు, యోహానులు మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందాలని ప్రజలను కోరడంలో, దేవుని రాజ్యములోనికి ప్రవేశం అనుగ్రహించి క్రొత్త జన్మకొరకు వారు ప్రజలను సిద్ధపరచుతున్నారు (యోహాను 3:5). వారి గమ్యాలు ఏకమై ఉన్నందున, వారు పొందిన ప్రత్యుత్తరం కూడ ఒకే రకమైనదే. గనుక, వారు ఒకే వర్తమానాన్ని ప్రకటించారనే నిర్ణయం సరియైనదిగా కన్పిస్తుంది.

## ఒకే ఉద్దేశం

తన వర్తమానంలోను, బాప్తిస్మంలోను యోహానుకు భిన్నమైన ఉద్దేశాన్ని ప్రభువైన యేసు కలిగియున్నారా? యేసు మెస్సీయా, దేవుని కుమారుడు అనే సత్యాన్ని ప్రజలు ఒప్పుకొన్నప్పుడు యేసు దానిని అంగీకరించినా, తన ప్రయాణాల్లో ప్రభువు ప్రకటించుకోలేదు (మత్తయి 16:16, 17; యోహాను 4:25, 26; లూకా 22:67–70). దాన్ని ఎవరికి చెప్పవద్దని ఆయన వారికి సూచించారు (మత్తయి 16:20). తన బాప్తిస్మం, యోహాను బాప్తిస్మంవలె రాబోయే మెస్సీయాయందు విశ్వాసముంచాలనే దానిమీద ఆధారపడిందేగాని, యేసే ప్రభువైన మెస్సీయా అనియు, దేవుని కుమారుడనియు చెప్పడానికి ఉద్దేశించబడలేదని స్పష్టమౌతుంది.

యోహానుచేతను, ప్రభువైన యేసుచేతను బాప్తిస్మం పొందినవారు వారి శిష్యులయ్యారు (యోహాను 4:1). వారు వారిచేత బోధింపబడ్డారు, వారి వర్తమానాన్ని అనుసరించేవారయ్యారు, వారిని వెంబడించేవారయ్యారు. వారు మెస్సీయాను అంగీకరించి ఆయన రాజ్యంలో ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారు.

## యేసు యొక్క విజయం

నీటి బాప్తిస్మాన్ని పొందేలా ప్రభువైన యేసు కాక, యోహానే ప్రజలను ప్రోత్సహించినట్లు కొందరు తలంచారు కాని, బాప్తిస్మం పొందేలా ప్రజలను పురికొల్పడంలో ఎక్కువ విజయాన్ని ప్రభువైన యేసే సాధించారు. యోహాను కంటే ప్రభువైన యేసు ఎక్కువ మందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిస్తున్న సంగతి పరిసయ్యులు విన్నారు (యోహాను 4:1). అది నిజమైనా, కాకపోయినా, బాప్తిస్మం పొందేలా ఎక్కువ మంది ప్రజలను ప్రభువైన యేసే నడిపించినట్లు మనం నిర్ణయానికి రావాలి.

## యేసుకు బాప్తిస్మం యొక్క ప్రాధాన్యత

ప్రభువైన యేసు తానే బాప్తిస్మం యివ్వకపోయినా బాప్తిస్మానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యత

తగ్గదు. అనేకులు బాప్తిస్మం పొందేలా ఆయన పురికొల్పారు (యోహాను 4:1). ప్రజలను బాప్తిస్మం పొందేలా ఆయన కోరినట్టు అది సూచిస్తుంది. ప్రభువైన యేసు వారిని అలా ప్రోత్సహించ కున్నట్టయితే వారు ఎందుకు బాప్తిస్మం పొందవచ్చారు?

కొందరు యోహాను యొక్క ప్రతిపాదనను తీసుకున్నారు: ''మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మ మిచ్చుచున్నాను; అయితే నా వెనుక వచ్చు చున్నవాడు నాకంటే శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును'' (మత్తయి 3:11). అంటే దీనికి అర్థం, నీటి బాప్తిస్మంపై ప్రభువైన యేసు తక్కువ ప్రాధాన్యతను చూపుతున్నారని లేక క్రొత్త నిబంధనలో ప్రాముఖ్యం కాని ఒక స్థితికి దాన్ని ఆయన తగ్గిస్తారని యోహాను బోధించినట్టు కొందరు తలంచారు. నీటి బాప్తిస్మం ప్రాముఖ్యత లేనిదని యోహాను చెప్పలేదు. కాని, తన వెనుక వచ్చువాని యొక్క గొప్పతనాన్ని నొక్కి చెప్పడానికే అతడు ప్రయత్నించాడు. యోహాను చేయలేని కార్యాన్ని ఆయన చేయగలడు : పరిశుద్ధాత్మలోను, అగ్నితోను ఆయన బాప్తిస్మమిస్తారు. స్త్రీలు కనిన వారందరిలో గొప్పవాడైన యోహానే (మత్తయి 11:11), ఆయన చెప్పులు కూడా విప్పడానికి యోగ్యుడు కాకపోతే, తన వెనుక వచ్చే ఆయన మరి యెంతటి గొప్పవాడై ఉంటాడో!

నీటి బాప్తిస్మం అప్రధానమైనదిగా ప్రభువైన యేసు తలంచియున్నట్టయితే, ఆయన నీటి బాప్తిస్మానికి లోబడియుండేవాడు కాడు, అది పరలోకంనుండి అనుగ్రహింపబడిన సందేశంపై ఆధారపడియున్నట్టు ఆయన నమ్మేవాడు కాదు (లూకా 20:1-8), నీటి బాప్తిస్మాన్ని పొంద నిరాకరించినవారు తమ విషయమైన దేవుని సంకల్పాన్ని నిరాకరించినట్టు ఆయన చెప్పియుండేవాడు కాడు (లూకా 7:30), లేక బాప్తిస్మం పొందేలా జనులను ఆయన ప్రోత్సహించి యుండేవాడు కాడు (యోహాను 4:1), నీటి బాప్తిస్మం యిచ్చేలా యోహాను పంపబడినట్టయితే, అతనికంటే గొప్పవాడు ప్రజలను బాప్తిస్మం పొందేలా నడిపించినట్టయితే నీటి బాప్తిస్మంపైన దేవుడు కొంత ప్రాధాన్యతను ఉంచియుండవలసియుంది.

## మారుమనస్సు, ధర్మశాస్త్రం

ప్రభువైన యేసు, యోహానులు మారుమనస్సును ప్రకటించడాన్ని బట్టి (మత్తయి 3:8; 4:17) వారు ప్రకటించిన బాప్తిస్మంతో మారుమనస్సు చేర్చబడినట్టు సూచించబడతుంది. క్రొత్త నిబంధన ఇంకా ప్రభువైన యేసుయొక్క రక్తంచేత ప్రతిష్ఠించబడలేదు (హెబ్రీ. 9:16, 17). పాత నిబంధన అప్పటికి ఇంకా అమల్లోనే ఉంది. గనుక ప్రభువైన యేసు, యోహానులు ప్రకటించిన మారుమనస్సు అంటే వారే నిబంధన క్రింద ఉన్నారో, సీనాయి కొండమీద మోషేకు యివ్వబడిన ఆ పాత నిబంధన క్రిందనే ఎక్కువ శ్రద్ధగా జీవించేలా ఎదురు చూడబడ్డారు. క్రొత్త నిబంధన అప్పటికింకా అమలు పరచబడనందున, మారుమనస్సు అనగా క్రొత్త నిబంధన యొక్క షరత్తుల ప్రకారం జీవితాలను మార్చుకోవాలని అర్థం కాదు (హెబ్రీ. 9:16, 17).

వ్యక్తిగతమైన తన పరిచర్య కాలంలో, యూదులు ధర్మశాస్త్రాన్ని అనుసరించాలని ప్రభువైన యేసు బోధించారు. ఆజ్ఞలను గైకొనుమని ధనికుడైన యౌవన అధికారికి ఆయన తెలిపారు (మత్తయి 19:17). శుద్ధీకరింపబడిన కుష్ఠరోగులను యాజకులకు కనుపరచుకొని దానికి

సంబంధించిన కానుకలు చెల్లించేలా ఆయన తెలిపారు (మత్తయి 8:4). పాత నిబంధనను తీక్షణంగా అనుసరించే స్థితికి యూదులు తిరిగి రావాలని అటు యోహాను, ఇటు ప్రభువైన యేసును కోరారు. పాపక్షమాపణకు సంబంధించిన గురుతుగా ఉన్న బలిని జరిగించాలని వారి బోధకు మార్పు పొందినవారిని కోరారు. అంటే మోషే మొదటి నిబంధనలో ఆజ్ఞాపించిన రీతిని (లేవి. 4:31). అలాటి బలులు పాపక్షమాపణనివ్వలేవు (హెబ్రీ. 10:1–4), ప్రభువైన యేసు యొక్క మరణం ద్వారా అవి తీసివేయబడి, వాటి స్థలంలో ఆయన మరణం చేర్చబడింది (హెబ్రీ. 10:9). ప్రభువైన యేసు సిలువ మరణమందు మొదటి నిబంధన కాలంలో జరిగిన వారి అపరాధములు క్షమింపబడే అవకాశం లభించింది (హెబ్రీ. 9:15; గలతీ. 4:5).

ప్రభువైన యేసు, యోహానులు బోధించిన బాప్తిస్మం, ధర్మశాస్త్రానికి సంబంధించిన బలులు పాపక్షమాపణకు యేసు రక్తంపై ఆధారపడ్డాయి. యేసు, యోహానుల బాప్తిస్మంచేత ఎలాగో (మార్కు 1:4; లూకా 3:3), అలాగే జంతు బలులను అర్పించిన వారు కూడ క్షమించబడ్డారు (లేవి. 4:20, 26, 31, 35; 5:10, 13, 16, 18; 6:7; 19:22; సంఖ్యా. 14:19; 15:22–28; కీర్తన. 78:38; 32:5; 85:2; 2 సమూ. 12:13). ఏదియెలాగున్నా, అలాటి క్షమాపణ అప్పటికింకా రానైయున్న రాజ్యంలో వారికి ప్రవేశం యివ్వలేదు (మత్తయి 4:17; 10:7).

పెంతెకొస్తు దినాన భక్తిగలిగిన యూదులకు (అపో. 2:5) పేతురు బోధిస్తూ, వారిలో ప్రతివాడు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము యేసు నామమున బాప్తిస్మం పొందాలని తెలిపాడు (అపో. 2:38).

యోహాను విజయవంతంగా కొనసాగాడు (మత్తయి 3:5) – మరియు ఎక్కువ మంది ప్రజలకు బాప్తిస్మం యివ్వడం ద్వారా యేసు మరి ఎక్కువ విజయాన్ని సాధించి యుండవచ్చు (యోహాను 4:1). మారుమనస్సు పొంది ప్రతివాడును బాప్తిస్మం పొందాలని పేతురు చెప్పినప్పుడు వీరు అక్కడ హాజరైయుండవచ్చు. ఈ గొప్ప సంభవం కొరకే యేసు, యోహానులు సిద్ధపరచిన వారిలో అనేకులు ఆ దినాన బాప్తిస్మం పొందిన ఆ మూడువేల మందితో చేర్చబడియుండవచ్చు. అలా కానట్టయితే వారు చేశారని పేతురు చెప్పినా, రాజ్యం కొరకు సిద్ధపరచబడిన ప్రజలుగాని, పేతురును కడమ అపొస్తలులును మారుమనస్సు పొంది బాప్తిస్మం పొంద అవసరమున్నట్టు మాట్లాడిన ఏ ఒక్కరు గాని అందులో లేనట్టు నిర్ణయించవలసి వస్తుంది.

ప్రభువైన యేసు, యోహానులు ప్రకటించిన కాలంలో, అమలులో లేనట్టి క్రొత్త నిబంధన బాప్తిస్మం పొందినవారు దేవుని రాజ్యంలో ఉన్నారు. సిద్ధపాటు బాప్తిస్మం పొందినవారు దేవుని రాజ్యంలోనికి జన్మించడానికి మరొక బాప్తిస్మం కొరకు ఎదురు చూస్తున్నట్టుంది.

## ముగింపు

కేవలం నీటి బాప్తిస్మమే సమస్తం కాకపోయినా, యేసు యోహానులకు శిష్యులైన వారికి అవసరమైన వాటిలో అది ప్రాముఖ్యమైనదై యుండవచ్చు. అలా బాప్తిస్మం పొందకుండ తప్పిపోయినవారు మారుమనస్సు పొందినట్టుగాని, యేసు, యోహానులు ప్రకటించిన దైవ వర్తమానాన్ని వారు నమ్మినట్టుగాని లేరు. గనుక, తమ విషయమైన దేవుని సంకల్పాన్ని వారు నిరాకరించారు (లూకా 7:30). ఈ కారణాన్నిబట్టి రాబోవు మెస్సీయా, ఆయన రాజ్యాన్ని

అంగీకరించడానికి వారు సిద్ధపడియుండలేదు. మరొకవైపు, బాప్తిస్మాన్ని పొందినవారు యేసును ప్రభువుగాను, క్రీస్తుగాను నమ్మడానికిని, ఆయన ప్రకటించినప్పుడు ఆయన రాజ్యంలోనికి జన్మించడానికిని వారు సిద్ధపడియున్నారు.

పరలోక రాజ్యం సమీపించియున్నందున యేసు, యోహానులు పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మం యిచ్చినట్టు కన్పిస్తుంది ( మత్తయి 3:2; 4:17 ). యోహాను ప్రకటించిన బాప్తిస్మం ఎట్టిదో యేసు ప్రకటించిన బాప్తిస్మం కూడ అట్టి ప్రాముఖ్యతను, ఉద్దేశాన్నీ కలిగియుంది.